# ప్రతి నెల 64 లక్షల మందికి పింఛన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే - చంద్రబాబు

**-దేశంలోనే అత్యధికంగా పింఛన్ లు ఇచ్చే రాష్ట్రం ఎపినే**
**-ప్రతి నెల 64 లక్షల మందికి ఇంటి వద్దే పింఛన్ పంపిణీ**
**-కోనసీమ జిల్లా చేయ్యేరు బహిరంగ సభలో చంద్రబాబు వెల్లడి**

అమరావతి, మే 31: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే పెన్షన్ల కోసం రూ.34 వేల కోట్లను ఖర్చు చేశామన్నారు ఎపి ముఖ్యమంత్రి




చంద్రబాబు . పేదలకు ఎప్పటికప్పుడు పెన్షన్లను పెంచిన ఘనత టీడీపీ కే దక్కుతుందన్నారు. మూడు నెలలకు ఒకసారి ఇచ్చే పింఛన్లలో అదనంగా 9,176 మందికి ఇచ్చామని తెలిపారు. దేశంలో ఉన్న మరే రాష్ట్రంలోనూ ఈ స్థాయిలో పెన్షన్లు ఇవ్వడం లేదని సీఎం చెప్పారు.అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం చెయ్యేరులో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి చంద్రబాబు స్వయంగా నేడు పింఛన్లు అందించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా, చెయ్యేరులో ఉపాధి హామీ శ్రామికు లు రత్నం, మరియమ్మకు పెన్షన్లు అందజేసిన సీఎం చంద్రబాబు అనంతరం వారితో కాసేపు ముచ్చటించారు.ఇదే సందర్భంగా డయాబెటీస్ తో కాలు కోల్పోయిన పోలిశెట్టి దుర్గాప్రసాద్ తనకు వచ్చిన సమస్యను చంద్రబాబుకు దృష్టి తెచ్చారు.. కళాశాలలో ఫీజు కట్టకపోవడంతో కుమార్తెకు సర్టిఫికెట్లు అందలేదని వివరించారు.. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి సర్టిఫికెట్లు తీసుకుని ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిదని హామీ ఇచ్చారు. అలాగే దుర్గాప్రసాద్ కు ఈ నెల నుంచే పెన్షన్ మంజూరు చేస్తున్నానని తెలిపారు.

అనంతరం చెయ్యేరులో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ..పెన్షన్లు పెంచుతామని చెప్పి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని అన్నారు. పేద ప్రజలకు ఇబ్బంది లేకుండా కార్యక్రమాలు చేపడుతున్నామన్న ఆయన.. ప్రతినెలా 1వ తేదీన ప్రభుత్వ ఉద్యోగులతో పాటే 64 లక్షల మంది పెన్షన్ దారులకు పెన్షన్ అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 90 శాతం పెన్షన్లు పంపిణీ చేయడం పూర్తయిందని తెలిపారు. కొందరికి వారు పనిచేసే చోటే పెన్షన్లు ఇస్తున్నామని చెప్పారు.

గత ప్రభుత్వం వితంతు పింఛన్ ఇవ్వలేదని దుయ్యబట్టారు. కూటమి సర్కార్ హయాంలో 71,380 మందికి వితంతు పింఛన్లు ఇచ్చినట్లు వెల్లడించారు. ధనిక రాష్ట్రాల కంటే ఏపీలోనే ఎక్కువ పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని, మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాలతో పోలిస్తే ఏపీలోనే ఎక్కువ పెన్షన్ ఇస్తున్నామని వివరించారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, దివ్యాంగులు ఆర్థికంగా ఇబ్బంది పడకూడదనే ఈ స్థాయిలో పెన్షన్లు ఇస్తున్నామన్నారు. మెగా డీఎస్సీ పై సీఎం చంద్రబాబు సంచలన ప్రకటన చేశారు. 16,347 పోస్టులతో త్వంలోనే అందరికీ ఉద్యోగాలు వస్తాయని స్పష్టం చేశారు. ఫైల్ పై మొదటి సంతకం చేశానని, దానిని అమలు చేసేందుకు ముందుకు వెళ్తున్నామని చెప్పారు.

## టిడిపి నేత బీసీ కర్రి వేణు మాధవ్ అచ్చి చిన్న బాబు ప్రయాణిస్తున్న కారు యాక్సిడెంట్

జగ్గయ్యపేట మే31 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );మహానాడు నుంచి వస్తున్న టిడిపి నేత బీసీ కర్రి వేణు మాధవ్ అచ్చి చిన్న బాబు ప్రయాణిస్తున్న కారు యాక్సిడెంట్ జరిగింది. జగ్గయ్యపేట నియోజకవర్గం మాజీ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఢిల్లీ ఇంచార్జ్ ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్ తెలుగు యువత నాయకుడు నందిగామ నియోజకవర్గం అచ్చి చినబాబు పాములపాటి రాజేష్, టెక్కలి నియోజకవర్గం రాకోటి రామేశ్వరరావు బి హేమ సుందర్ ప్రయాణిస్తున్న కారు స్వల్పగాయలతో బయటపడ్డారు

## వృద్ధుడి అంత్యక్రియలకు వెస్సో సహాయం

గుంటూరు మే 31 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );సత్తెనపల్లి కొటిలింగం పామిడిపాడు అగ్రహారం గుంటూరుకు చెందిన 83 సంవత్సరాల వృద్ధులు. ప్రస్తుతం ఓ చిన్న దేవాలయంలో పూజారిగా పని చేస్తూ స్వల్ప ఆదాయం తో జీవిస్తున్నారు. అంతకు ముందు ఆయన కార్పెంటర్ గా పనిచేశారు. వారి ముగ్గురు పెళ్లైన కుమార్తెలు ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్నారు. వారు కూడా ఆర్థికంగా స్థిరంగా లేరు.కొటిలింగం కొన్ని రోజుల క్రితం తన భార్యను కోల్పోయారు. మే నెల 31 శనివారం రోజుఅంత్యక్రియలు నిర్వహించడానికి అవసరమైన ఖర్చులను భరించలేక కొటిలింగం వెస్సో ట్రస్ట్ ను సహాయానికి అభ్యర్థించారు. వెస్సో ట్రస్టీలు గౌరవ దాత శ్రీమతి తాళాబత్తుల శ్రీలక్ష్మి సహకారంతో పదివేల రూపాయలు కోటి లింగం నకు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ అంత్యక్రియలు వంటి పుణ్యకార్యానికి ఆర్థిక సహాయం అంద చేస్తున్న తాళాబత్తుల శ్రీలక్ష్మి సేవలను కొనియాడారు.

# దుషాంబేలో జరిగిన ఉన్నత స్థాయి అంతర్జాతీయ సమావేశంలో హిమానీనదాల సంరక్షణకు భారతదేశం తన నిబద్ధతను పునరుద్ఘాటించింది




న్యూఢిల్లీ, మే 31:తజికిస్తాన్ రిపబ్లిక్‌లోని దుషాంబేలో 2025 మే 29 నుండి 31 వరకు జరిగిన హిమానీనదాల సంరక్షణపై ఉన్నత స్థాయి అంతర్జాతీయ సమావేశం యొక్క ప్లీనరీ సమావేశంలో కేంద్ర పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల సహాయ మంత్రి ప్రసంగించారు. ఈ కార్యక్రమం అంతర్జాతీయ నిపుణులు, విధాన నిర్ణేతలు మరియు మంత్రులను ఒకచోట చేర్చింది, ఇది కీలకమైన మంచినీటి జలాశయాలు మరియు వాతావరణ మార్పులకు సూచికలుగా పనిచేసే హిమానీనదాలను రక్షించడానికి అవసరమైన అత్యవసర చర్యలపై చర్చించడానికి వీలు కల్పించింది.

హిమానీనదాల తిరోగమనం ఒక హెచ్చరిక మాత్రమే కాదు, నీటి భద్రత, జీవవైవిధ్యం మరియు బిలియన్ల మంది ప్రజల జీవనోపాధికి దూరదృష్టితో కూడిన తక్షణ వాస్తవికతను సూచిస్తుందని శ్రీ సింగ్ తన ప్రసంగంలో నొక్కిచెప్పారు.

హిమానీనదాల తిరోగమనం యొక్క ప్రపంచ మరియు ప్రాంతీయ పరిణామాలను హైలైట్ చేస్తూ, హిమాలయాల వంటి పర్వత ప్రాంతాలపై అసమాన ప్రభావాలతో ఈ దృగ్విషయం వేగవంతం అవుతుందని మంత్రి నొక్కి చెప్పారు. హిమాలయ పర్యావరణ వ్యవస్థతో అంతర్గతంగా అనుసంధానించబడిన దేశంగా భారతదేశం యొక్క లోతైన ఆందోళనను ఆయన పునరుద్ఘాటించారు మరియు హిమానీనదాల పర్యవేక్షణ మరియు వాతావరణ అనుసరణ లక్ష్యంగా కొనసాగుతున్న చొరవల శ్రేణిని వివరించారు.

భారతదేశ జాతీయ వాతావరణ మార్పు కార్యాచరణ ప్రణాళిక లో కీలకమైన భాగంగా ఉన్న నేషనల్ మిషన్ ఫర్ సస్టైనింగ్ ది హిమాలయన్ ఎకోసిస్టమ్ కింద భారతదేశం వ్యూహాత్మక చర్యలను చేపడుతోందని, అలాగే భారత హిమాలయ ప్రాంతంలోని హిమానీనదాలు మరియు హిమనదీయ సరస్సుల పరిశోధన మరియు పర్యవేక్షణను ముందుకు తీసుకెళ్లడానికి రూపొందించబడిన క్రయోస్ఫియర్ మరియు వాతావరణ మార్పు అధ్యయనాల కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోందని శ్రీ సింగ్ హైలైట్ చేశారు.

ఇంకా, హిమానీనద ద్రవ్యరాశి, విస్తీర్ణం మరియు డైనమిక్స్‌లో మార్పులను క్రమపద్ధతిలో పర్యవేక్షించడానికి భారతదేశం ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ నేతృత్వంలోని అధునాతన రిమోట్ సెన్సింగ్ మరియు జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగిస్తోందని పేర్కొన్నారు. నేషనల్ సెంటర్ ఫర్ పోలార్ అండ్ ఓషన్ రీసెర్చ్ , నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైడ్రాలజీ , వాడియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ హిమాలయన్ జియాలజీ మరియు ఉ.ః. పంత్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హిమాలయన్ ఎన్విరాన్‌మెంట్ వంటి కీలక జాతీయ సంస్థల సమన్వయ పరిశోధన ద్వారా ఈ ప్రయత్నాలు మరింత బలోపేతం చేయబడ్డాయి. హిమానీనద వ్యవస్థలపై శాస్త్రీయ అవగాహనను పెంపొందించడానికి మరియు భారతదేశ జల వనరుల స్థిరమైన నిర్వహణ కోసం డేటా ఆధారిత విధాన రూపకల్పనకు మద్దతు ఇవ్వడానికి ఈ చొరవలు కీలకమైనవి.

మెరుగైన ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు మరియు జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ సమన్వయంతో కూడిన గ్లేషియల్ లేక్ అవుట్‌బర్స్ట్ ఫ్లడ్ రిస్క్ మ్యాపింగ్ ద్వారా భారతదేశం హిమాలయ ప్రాంతంలో విపత్తు సంసిద్ధతను బలోపేతం చేసింది. స్థితిస్థాపకతను బలోపేతం చేయడానికి, డేటా-షేరింగ్ ఫ్రేమ్‌వర్క్‌లను మెరుగుపరచడానికి మరియు పర్వత పర్యావరణ వ్యవస్థలు ఎదుర్కొంటున్న సవాళ్లకు సమన్వయ ప్రతిస్పందనలను పెంపొందించడానికి ప్రాంతీయ సహకారం చాలా ముఖ్యమైనదని శ్రీ సింగ్ తెలియజేశారు.

# ఎమర్జెన్సీ సేవల్లో విప్లవాత్మక మార్పులు

**- 'ది పవర్ ఆఫ్ త్రీ' క్యాంపెయిన్‌ను ప్రారంభించిన కేర్ హాస్పిటల్స్**
**-వేగం, నిపుణత మరియు సానుభూతితో కూడిన అత్యవసర వైద్య సేవలలో కొత్త మైలురాయి**
**-హైదరాబాద్‌లోని అన్ని కేర్ హాస్పిటల్స్‌కి 5ఉ టెక్నాలజీతో కూడిన అత్యాధునిక అంబులెన్సులు**
**-హైదరాబాద్ నగరానికి ఇదే తొలి పూర్తి స్థాయి ఎమర్జెన్సీ కవరేజ్**
**-28 ఏళ్లుగా నమ్మకంగా సేవలందిస్తున్న కేర్ హాస్పిటల్స్**

హైదరాబాద్, మే31 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); భారతదేశంలో ప్రముఖ ఆరోగ్య సంస్థ అయిన కేర్ హాస్పిటల్స్, "ది పవర్ ఆఫ్ త్రీ" పేరుతో దేశవ్యాప్తంగా నూతన ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ ప్రచారం




ద్వారా, వేగవంతమైన స్పందన, నిపుణులచే చికిత్స, మరియు సానుభూతితో కూడిన సేవలపై దృష్టిపెట్టి, అత్యవసర వైద్య సేవల్లో దేశవ్యాప్తంగా కొత్త ప్రమాణాలను ఏర్పాటు చేయడం ఈ ప్రచార లక్ష్యం.ఈ కార్యక్రమంలో భాగంగా, కేర్ హాస్పిటల్స్, హైదరాబాద్ లోని అన్ని ఆసుపత్రులలో 5ఉ అంబులెన్సులు ప్రారంభించింది. ఇవి అత్యవసర సేవలను వేగంగా, చాకచక్యంగా అందించేందుకు సహాయపడతాయి. ఇలాంటివి హైదరాబాదులో తొలిసారిగా చూడబోతున్నాం ఇది ఒక రకంగా సాంకేతికతతో వైద్య నైపుణ్యాలు కలసి పనిచేసే విధానం. రోగి పరిస్థితిని అంబులెన్స్‌లోనే ఆసుపత్రికి వెంటనే తెలియజేస్తారు. దీంతో డాక్టర్లు ముందుగానే సిద్ధంగా ఉంటారు. ఈ అంబులెన్సులు ఆసుపత్రితో సులభంగా మాట్లాడగలుగుతాయి, అవసరమైన సమాచారం వెంటనే షేర్ చేయగలుగుతాయి, లైవ్ ట్రాకింగ్ సహాయంతో ఆసుపత్రి ఎమర్జెన్సీ డాక్టర్లు త్వరగా స్పందించగలుగుతారు. రోగి సమాచారం సురక్షితంగా ఉంటుంది. తక్షణ అలర్ట్స్ మరియు రిపోర్ట్స్ ద్వారా చికిత్సను మెరుగుపరిచేలా కూడా సహాయపడతాయి. ప్రతి నిమిషం కీలకమైన పరిస్థితుల్లో, ఈ 5ఉ అంబులెన్సులు మరిన్ని ప్రాణాలను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.ఈ కార్యక్రమం, 28 ఏళ్లుగా కేర్ హాస్పిటల్స్ అందిస్తున్న అత్యున్నత వైద్య సేవల ప్రయాణాన్ని ప్రతిబింబిస్తుంది.

అత్యవసర మరియు ప్రత్యేక వైద్య చికిత్సల్లో నాణ్యత ఎలా మెరుగుపడిందో ఈ ప్రచారం ద్వారా తెలియజేస్తూ, భవిష్యత్తులో మరింత వేగవంతమైన, నాణ్యమైన వైద్యం అందించడానికి కేర్ హాస్పిటల్స్ ప్రామాణికతను చూపిస్తోంది.ఈ కార్యక్రమాన్ని, క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ ఖన్నా, గ్రూప్ చీఫ్ ఫైనాన్సియల్ ఆఫీసర్ విశాల్ మహేశ్వరి, గ్రూప్ చీఫ్ సేల్స్ అండ్ మార్కెటింగ్ ఆఫీసర్ శలభ్ డాంగ్, గ్రూప్ చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డా. నిఖిల్ మాథూర్, జోనల్ హెచ్ సిఓఓ బిజు నాయర్, ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగాధిపతి డా. కిరణ్ కుమార్, కేర్ యొక్క ఇతర హాస్పిటల్ హెడ్‌లు ఉ సీనియర్ నాయకత్వంతో కలిసి ప్రారంభించారు. బంజారాహిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్‌లో నిర్వహించైనా ఈ కార్యక్రమంలో సీనియర్ డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది, మరియు అత్యవసర చికిత్సల ద్వారా ప్రాణాలు నిలిచిన రోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరుణ్ ఖన్నా మాట్లాడుతూ, "ఇది కేర్ హాస్పిటల్స్ మరియు భారతదేశంలో ఆరోగ్య సంరక్షణకు గర్వకారణమైన క్షణం. మూడు దశాబ్దాలుగా, కేర్ సమయానికి , నాణ్యమైన, హృదయపూర్వక సేవలకు ప్రతీకగా నిలిచింది. ఈ ఎమర్జెన్సీ రెస్పాన్స్ ప్రామాణికత ద్వారా, ఆ వారసత్వాన్ని కొనసాగిస్తూ దేశవ్యాప్తంగా కొత్త ప్రమాణాలను ఏర్పాటు చేస్తున్నాం. 'ది పవర్ ఆఫ్ త్రీ' క్యాంపెయిన్ ద్వారా వేగం, ప్రాప్యత మరియు నిపుణత్వం కలిసి ప్రాణాలను ఎలా రక్షించగలవో తెలియజేస్తున్నాం. ప్రతి రోగి మరియు వారి కుటుంబానికి మేము అత్యవసర సమయాల్లో మీకు అండగా ఉంటామని హామీ ఇస్తున్నాం." అని తెలిపారు. 'ది పవర్ ఆఫ్ త్రీ' ప్రచారంలో భాగంగా కేర్ హాస్పిటల్స్ మూడు ముఖ్యమైన హామీలు ఇస్తోంది.ఎమర్జెన్సీ కాల్స్‌కు 3 రింగ్స్ లోపల స్పందిస్తారు హైదరాబాద్‌లో ఎక్కడైనా 30 నిమిషాల్లో అంబులెన్స్ రోగిని తీసుకెళ్తుంది

## బిఆర్ఎస్ లో చార్ పత్తా ఆట నడుస్తోంది -బండి సంజయ్

హైదరాబాద్ మే 31 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: బిఆర్ఎస్ లో చార్ పత్తా ఆట నడుస్తోందని బిజెపి కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శించారు తెలంగాణలో కల్వకుంట్ల ఆర్ట్స్ క్రియేషన్స్ జరుగుతోందని తెలిపారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వ్యవహారం అంతా ఫ్యామిలీ డ్రామా అని అన్నారు. ఈ సందర్భంగా బండి మీడియాతో మాట్లాడుతూ... కల్వకుంట్ల సినిమాకు ప్రొడక్షన్ చేస్తున్నది కాంగ్రెస్ అని చురకలంటించారు. బిజెపి-బిఆర్ఎస్ ఎప్పుడూ కలవవు అని స్పష్టం చేశారు. కవిత అరెస్ట్ జరగకుండా ఉండేందుకు బిజెపితో కలిసేందుకు ప్రయత్నించారని, అవినీతి బిఆర్ఎస్ ను తాము కలుపుకోమని అన్నారు. కాంగ్రెస్- బిఆర్ఎస్ మాత్రమే కలిసి పనిచేశాయని బండి సంజయ్ పేర్కొన్నారు.

# జర్నలిస్టుకి దక్కిన అరుదైన గౌరవం

**- బండి కుమార్ కు గౌరవ డాక్టరేట్ ప్రదానం**




ఖమ్మం, మే 31 (నేటినిజం ప్రతినిధి) :ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ బండి కుమార్ కి అరుదైన గౌరవం దక్కింది. శనివారం దక్షిణ భారతదేశంలో తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూర్ ఊటీలోని జెమ్ పార్క్ హోటల్ లో ఇంటర్నేషనల్ పెస్ యూనివర్సిటీ వారు నిర్వహించిన అవార్డుల ప్రదానం కార్యక్రమంలో జర్నలిస్టు ఖమ్మం జిల్లాకు చెందిన బండి కుమార్ కి గౌరవ డాక్టరేట్ అందజేశారు. డాక్టర్ పి.మోహన్ నాయర్, డాక్టర్ కిమ్, డాక్టర్ ఎ.గోపి కన్నన్, డాక్టర్ ఎస్.బాలమురగన్, డాక్టర్ ఎం.కదిర్వేల్, డాక్టర్ ఆర్.సురేష్ బాబు చే ఈ డాక్టరేటును ప్రధానం చేశారు. అనంతరం అవార్డు గ్రహీత డాక్టర్ బండి కుమార్ మాట్లాడుతూ...తాను రాసిన వార్తలను గుర్తించి ఈ గౌరవ డాక్టరేటును ప్రదానం చేసినందుకు ఇంటర్నేషనల్ పెన్ యూనివర్సిటీ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అనుచరుడు తుళ్లూరి బ్రహ్మయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నేత బొర్రా రాజశేఖర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్, వైరా నియోజవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ నేత కమతం రామకృష్ణ, అధికారులు, జర్నలిస్ట్ మిత్రులు, ప్రజా సంఘాలు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

# హిమాచల్ ప్రదేశ్‌లోని కాలా అంబ్‌లో కొత్తగా నిర్మించిన 30 పడకల ESIC ఆసుపత్రిని డాక్టర్ మన్సుఖ్ మాండవియా ప్రారంభించారు



న్యూఢిల్లీ, మే 31:కార్మికులకు ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగులో, కేంద్ర కార్మిక & ఉపాధి మరియు యువజన వ్యవహారాలు & క్రీడల మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియ ఈరోజు హిమాచల్ ప్రదేశ్‌లోని కాలా అంబ్‌లో కొత్తగా నిర్మించిన 30 పడకల ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆసుపత్రిని ప్రారంభించారు. 100 పడకలకు అప్‌గ్రేడ్ చేయడానికి రూపొందించబడిన ఈ ఆసుపత్రి ఈ ప్రాంతంలో ఈఎస్ఐ పథకం కింద నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవలను విస్తరించడంలో ఒక ప్రధాన మైలురాయిని సూచిస్తుంది.హృదయపూర్వక సంజ్ఞలో, డాక్టర్ మాండవియ ఆసుపత్రి నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన నిర్మాణ కార్మికులను సత్కరించారు, శ్రమ గౌరవాన్ని గౌరవించడంలో ప్రభుత్వ నిబద్ధతను నొక్కి చెప్పారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మాండవియ మాట్లాడుతూ, "ఈ ఆసుపత్రి కేవలం గోడల నిర్మాణం కాదు. ఇది మన శ్రమశక్తిని, మన దేశ బలాన్ని గౌరవించే పుణ్యక్షేత్రం. మన దేశాన్ని నిర్మించిన శక్తి ఇదే, ఈ బలాన్ని గుర్తించడం మరియు ఉద్ధరించడం మన దేశాన్ని ముందుకు తీసుకెళ్లడానికి చాలా అవసరం."200 లేదా అంతకంటే ఎక్కువ పడకలు కలిగిన అన్ని ఇూఎఅ ఆసుపత్రులలో వైద్య కళాశాలలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర మంత్రి ప్రకటించారు. అంతేకాకుండా, ఈ సంస్థలలో 40% సీట్లు బీమా పొందిన వ్యక్తుల వార్డులకు రిజర్వ్ చేయబడతాయని, కార్మికుల కుటుంబాలకు ఎక్కువ విద్యావకాశాలు లభిస్తాయని ఆయన అన్నారు. భారతదేశ శ్రమశక్తిని నిజంగా ఆరాధించే మరియు గౌరవించే మొదటి ప్రధానమంత్రి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని డాక్టర్ మాండవీయ హైలైట్ చేశారు. అందుకే ఇూఎఅ తన శాఖలను నిరంతరం విస్తరిస్తోంది మరియు ఈ 30 పడకల ఆసుపత్రి ప్రారంభోత్సవం ఆ లక్ష్యంలో భాగమని ఆయన అన్నారు.మందుల ధర 1 లేదా 1 కోటి అయినా, అన్ని కార్మికులకు ESIC ఆసుపత్రులు ఉన్నాయని ఆయన హామీ ఇచ్చారు. ప్రతి జీవితం సమానంగా విలువైనదని మరియు పేదల చికిత్సలో ఎటువంటి రాజీ పడదని ఆయన అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేదరికాన్ని మరెవరికీ లేని విధంగా అర్థం చేసుకుంటారని, అందుకే నేడు పేదలకు మరియు మన కార్మికులకు నిజమైన గుర్తింపు మరియు గౌరవం లభిస్తున్నదని ఆయన అన్నారు.

## సర్దుబాటు పేరుతో ప్రాథమిక పాఠశాలల మూసివేత : హరిలాల్ నాయక్

ఖమ్మం, మే 31: టీచర్ల సర్దుబాటు ఉత్తర్వులను వెంటనే నిలుపుదల చేయాలని, సర్దుబాటు పేరుతో ప్రాథమిక పాఠశాలల మూసివేత సరికాదని టీపీటీఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ హరిలాల్ నాయక్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. బడిబాటలో విద్యార్థుల నమోదు పెంచాలని ఒకవైపు చెబుతూనే మరొక వైపు విద్యాశాఖ శుక్రవారం నాడు విడుదల చేసిన 1267/రాఇఖీ-ఎఎఎబి1/2024 ఉత్తర్వుల ప్రకారం పాఠశాలల పునః ప్రారంభానికి ముందే ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను పూర్తి చేయాలని చెప్పడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఉత్తర్వులు పాఠశాలల మూసివేతకు దారి తీస్తాయని, వెంటనే ఉత్తర్వులను నిలుపుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# వ్యవసాయ యూనిట్లు & ఏఐ ఉపకరణాలు: వాతావరణ-స్మార్ట్ వ్యవసాయం జమ్మూ & కాశ్మీర్ జిల్లాలకు వస్తుంది

న్యూఢిల్లీ, మే 31:ఉధంపూర్-కతువా-దోడ లోక్‌సభ నియోజకవర్గం నుండి పార్లమెంటు సభ్యుడు అయిన కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్, మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలను గుర్తుచేసుకుంటూ నెల రోజుల పాటు జరిగే కార్యకలాపాల శ్రేణిని ఖరారు చేయడానికి వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా సమగ్ర నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని ఈరోజు ఏర్పాటు చేశారు.

జమ్మూలోని ఆర్.ఎస్. పురాలో "విక్షిత్ భారత్ కృషి సంకల్ప్ అభియాన్"ను ప్రారంభించిన కేంద్ర వ్యవసాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్, ఈ ప్రచారం ప్రతి జిల్లా మరియు మండలానికి చేరేలా చూడాలని అధికారులను కోరారు. ఆయుష్మాన్ భారత్ వంటి ప్రధాన పథకాలు 100% సంతృప్తి చెందాలని నొక్కి చెబుతూ, ఏ లబ్ధిదారుడిని నమోదు చేసుకోకుండా వదిలివేయవద్దని ఆయన అధికారులను కోరారు. "ప్రతి పౌరుడు మోడీ ప్రభుత్వ పరివర్తన పథకాల ప్రభావాన్ని అనుభవించాలి" అని ఆయన అన్నారు.

సైన్స్ ఆధారిత వ్యవసాయంలో ఇటీవలి పురోగతిని హైలైట్ చేస్తూ, డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ ప్రాంత వ్యవసాయ-ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించే పరివర్తనాత్మక చొరవల శ్రేణిని ప్రదర్శించారు. కథువాలోని బయోటెక్ ఇండస్ట్రియల్ పార్క్ కార్యాచరణలోకి వచ్చింది మరియు బయోటెక్ కిసాన్ క్లస్టర్‌లతో అనుసంధానించబడింది, ఇది ఆవిష్కరణ మరియు రైతు-శాస్త్రవేత్తల సహకారానికి కేంద్రంగా పనిచేస్తుంది. ఎఎఎఓ జమ్మూ సహకారంతో భదేర్వాలో లావెండర్‌ను విజయవం తంగా సాగు చేయడం ద్వారా గుర్తిం చబడిన పర్పుల్ విప్లవం ఇప్పుడు హిమాచల్ ప్రదేశ్ మరియు ఉత్తరాఖండ్ వంటి పొరుగు రాష్ట్రాలకు వ్యాపించింది, దీని వలన యువ వ్యవసాయ వ్యవస్థాపకులు హై-ఎండ్ పెర్ఫ్యూమ్ మార్కెట్లలో అమ్మకాల ద్వారా లక్షలు సంపాదించడానికి వీలు కల్పించింది.

డాక్టర్ జితేంద్ర సింగ్ జూన్ 1న భదేర్వాలో రెండు రోజుల లావెండర్ పండుగను ప్రారంభించనున్నారు. జమ్మూ ఉ కాశ్మీర్‌లోని ఫ్లోరికల్చర్ మిషన్ కింద, 385 హెక్టార్లకు పైగా సాగులోకి తెచ్చారు, ఇది 3,000 మందికి పైగా రైతులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తుంది, కావలసిన రంగులలో మరియు సీజన్లలో వికసించగల జన్యుపరంగా ఇంజనీరింగ్ చేయబడిన గులాబీలు వంటి పురోగతులతో. అదనంగా, పాలంపూర్ నుండి అయోధ్య వరకు తులిప్ సాగు విజయవంతంగా విస్తరించడం, సీజన్ కాని సమయాల్లో కూడా, భారతదేశ పూల సాగును పెంచడంలో శాస్త్రీయ ఆవిష్కరణల శక్తికి నిదర్శనంగా నిలుస్తుంది.పంటల షెల్ఫ్ లైఫ్ మరియు ఉత్పాదకతను పెంచడానికి అణుశక్తి మరియు ఆఖ శాఖ చేపట్టిన ఒక పురోగతి ప్రాజెక్టును డాక్టర్ జితేంద్ర సింగ్ హైలైట్ చేశారు - కాశ్మీరీ ఆపిల్స్ ఇప్పుడు జమ్మూలో మామిడితో పాటు పెరగడానికి వీలు కల్పిస్తుంది.

ఒక ప్రధాన విధాన ప్రకటనలో, డాక్టర్ జితేంద్ర సింగ్ ఎఎఎఓ జమ్మూ మరియు ప్రైవేట్ భాగస్వాములతో కలిసి ఔషధ మరియు క్యాన్సర్ ఔషధాలను తయారు చేయడానికి రాబోయే గంజాయి సాగు చొరవను వెల్లడించారు. ఉపాధి మరియు ఆదాయాన్ని ఉత్పత్తి చేయడానికి స్వయం సహాయక బృందాల (రాఊఉబ) సాధికారతను కూడా ఆయన గుర్తించారు.

# అధికారంలో ఉన్నా లేకున్నా.. తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే తమ అభిమతం

## – బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్ మే 31 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );దిగ్గజ కార్పోరేట్ సంస్థలకు తెలంగాణ బిడ్డలు సేవలు అందించడం




మనందరికీ గర్వకారణం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా.. తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే తమ అభిమతం అన్న కేటీఆర్, ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే తన విధానం అన్నారు. పెట్టుబడులు వచ్చి తెలంగాణ యువతకు భారీగా ఉపాధి అవకాశాలు దొరకాలన్నారు. అందుకోసం తమ సర్వశక్తులు ఉపయోగిస్తామన్నారు. ఇంగ్లాండ్ వార్విక్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన పిడిఎస్ఎల్ నాలెడ్జ్ సెంటర్‌ను కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. తెలంగాణ విజయాల గురించి మాట్లాడటానికి ఎల్లప్పుడూ తనకు గర్వంగా ఉంటుందన్నారు. ఈ అద్భుతమైన అవకాశాన్ని ఇచ్చినందుకు ఖఊాఒ కి ధన్యవాదాలు తెలిపారు. ఆటోమొబైల్ రంగంలో పిడిఎస్ఎల్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. తమ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించాలని కోరిన కేటీఆర్, ఇంగ్లాండ్‌లో యూనివర్సిటీ, ఇండస్ట్రీల మధ్య ఉన్న పరస్పర సహకారం త ´ న న ు ఆశ్చర్యపరిచిందన్నారు. మెక్‌లారెన్, ఆస్టన్ మార్టిన్, జాగ్వార్, ల్యాండ్ రోవర్ వంటి దిగ్గజ ఆటోమోటివ్ కంపెనీలకు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సేవలను అందించే వీడీఎన్ఎల్ సంస్థ, వార్విక్ యూనివర్సిటీలో తన నాలెడ్జ్ సెంటర్ ప్రారంభించుకోవడం తెలంగాణ టాలెంట్‌కు నిదర్శనం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వినూత్న విధానాలతోనే ఆటోమోటివ్ హబ్‌గా పూణే, చెన్నైల సరసన హైదరాబాద్ నిలిచిందన్నారు. తమ ప్రభుత్వ కాలంలోనే ఐటీ, లైఫ్ సైన్సెస్‌తో పాటు ఆటోమోటివ్ రంగంలోనూ తెలంగాణ సత్తా చాటిందన్నారు. ఆటోమోటివ్ రంగంలో కేవలం రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్‌కే పరిమితం కాకుండా తయారీ రంగంలో కూడా తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపేందుకు తమ ప్రభుత్వం తీసుకువచ్చిన పాలసీలు ఉపయోగపడతాయన్నారు. భారతదేశంలో ఫార్ములా ఇ రేసింగ్ ఛాంపియన్‌షిప్‌ను నిర్వహించిన మొదటి రాష్ట్రం తెలంగాణ అన్న కేటీఆర్, పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు రాష్ట్రంలో మొబిలిటీ వ్యాలీని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేసిందన్నారు. తమ ప్రభుత్వ నిరంతర కృషితో అంతర్జాతీయ కంపెనీలకు కొత్త చిరునామాగా తెలంగాణ మారిందన్నారు. గూగుల్, అమెజాన్, ఫేస్‌బుక్ వంటి కార్పోరేట్ దిగ్గజాలు తమ అతిపెద్ద కార్యాలయాలను హైదరాబాద్‌లో ప్రారంభించాయని గుర్తుచేశారు. తమ తొమ్మిదేండ్ల కాలంలో ఐటీ ఉద్యోగాలు, ఎగుమతులతో పాటు ఇతర రంగాల్లోనూ తెలంగాణ అద్భుతంగా పురోగతి సాధించిందన్నారు. ఐటీ, దాని అనుబంధ రంగాలతో పాటు ఆటోమొబైల్ వంటి ఇతర రంగాల్లోనూ మనదేశ యువత తమ ప్రతిభ, నిబద్ధతతో అద్భుతంగా రాణిస్తున్నారని కేటీఆర్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా యువత, విద్యార్థులతో పాటు కంపెనీలు కూడా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు. పిడిఎస్ఎల్ డైరెక్టర్ క్రాంతి పుప్పాల మాట్లాడుతూ.. కేటీఆర్ ఆలోచనలు, పనితీరు కేవలం తెలంగాణకు మాత్రమే పరిమితం కాలేదన్నారు. ఆయన చేసిన పనులు, తీసుకొచ్చిన విధానాలు ముఖ్యంగా ఇన్నోవేషన్ రంగానికి చేసిన కృషితో ఐటీ ఒక్కటే కాదు అనేక రంగాల్లోనూ తెలంగాణ అగ్రగామిగా నిలబడిందన్నారు. అనేక దిగ్గజ కంపెనీలను హైదరాబాద్‌కు రప్పించి తన పనితీరు ఆలోచనా ధృక్పథంతో గ్లోబల్ లీడర్‌గా ఎదిగిన కేటీఆర్ చేతుల మీదుగా తమ నాలెడ్జ్ సెంటర్‌ను ప్రారంభించుకోవడం తమ కంపెనీకి అత్యంత గౌరవం అన్నారు క్రాంతి పుప్పాల. నాలెడ్జ్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం అక్కడ జరిగే కార్యకలాపాలను కేటీఆర్ పరిశీలించారు. తమ సంస్థ గురించి పిడిఎస్ఎల్ ప్రతినిధులు ఆయనకు వివరించారు. ఆ తరువాత కంపెనీ సిబ్బంది, ఉద్యోగులతో కేటీఆర్ ఇంటరాక్ట్ అయ్యారు.

# ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్ 25వ ఎడిషన్‌ను ప్రత్యేక తిరంగ ర్యాలీగా జరుపుకోనున్నారు

న్యూఢిల్లీ, మే 31:ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్ చొరవ యొక్క 25వ ఎడిషన్, తిరంగ ర్యాలీ, జూన్ 1 ఆదివారం దేశవ్యాప్తంగా జరగనుంది. కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ దేశ రాజధానిలో మేజర్ ధ్యాన్‌చంద్ జాతీయ స్టేడియంలో జరగనున్న ఈ ప్రత్యేక ఎడిషన్‌కు నాయకత్వం వహిస్తారు.

జూన్ 3న ప్రపంచ సైకిల్ దినోత్సవం జరగనున్నందున, ఆదివారం జరిగే కార్యక్రమం ఫిట్‌నెస్‌లో సైక్లింగ్ యొక్క పెద్ద పాత్ర యొక్క సందేశాన్ని బలోపేతం చేయడమే కాకుండా, భారతదేశ సాయుధ దళాలకు సమిష్టి నివాళిగా కూడా ఉపయోగపడుతుంది. దేశ రాజధానిలో 1,200 మందికి పైగా సైక్లిస్టులు వస్తారని అంచనా వేయబడింది మరియు అదే సమయంలో, దేశవ్యాప్తంగా 2,000 కి పైగా ప్రదేశాలు ఈ ఆదివారం కార్యక్రమాలను నిర్వహించడంలో తోడ్పడతాయి.

# పేదల గౌరవప్రద జీవితానికి ఎన్‌టీఆర్ భరోసా.. ప్రత్యేక అధికారి జయలక్ష్మి



అమరావతి, మే 31: పేదలకు ఎన్‌టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రతతో పాటు గౌరవప్రద జీవితానికి భరోసా ఏర్పడుతోందని.. స్వర్ణాంధ్ర 2047 దార్శనికతకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికతో పీ4 వంటి వినూత్న విధానాలను ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్‌ఏ ), ఎన్‌టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి అన్నారు. ఎన్‌టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా శనివారం సీసీఎల్‌ఏ, ఎన్‌టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జయలక్ష్మి.. జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ, అధికారులతో కలిసి విజయవాడ అర్బన్ పరిధిలోని బృందావన్ కాలనీలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. వార్డు సచివాలయ కార్యదర్శులు, ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందిస్తున్న ప్రక్రియను పరిశీలించారు.

కేటగిరీల వారీగా లబ్ధిదారులకు పెన్షన్ మొత్తం సరైన విధంగా అందుతుందా.. లేదా ? అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జి.జయలక్ష్మి మాట్లాడుతూ.. జూన్ 1 ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే మే 31న శనివారమే పెన్షన్లు అందించడం జరుగుతోందని, ఎక్కడా ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పెన్షన్ల మొత్తాన్ని లబ్ధిదారుల ఇళ్ల వద్దే అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమంలో ప్రజల సంతృప్తి స్థాయి మెరుగుపడేలా ప్రభుత్వ సేవలందించేందుకు కృషి చేస్తున్నట్లు జయలక్ష్మి వివరించారు.

పెన్షన్ల పంపిణీపై నిరంతర పర్యవేక్షణ..

ఎన్‌టీఆర్ జిల్లాలో ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల కింద 2,27,786 పెన్షన్లకు దాదాపు రూ. 98.11కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని, క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి ఇళ్ల వద్ద పెన్షన్ల పంపిణీ సజావుగా సాగేలా చూస్తున్నారనీ ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశ.. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎంతో కలిసి శనివారం విజయవాడ అర్బన్, సత్యనారాయణపురంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. లబ్ధిదారులతో మాట్లాడి పెన్షన్లు అందుకోవడంలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా, పెన్షన్ సమయానికి అందుతోందా ? అని అడిగి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, యూసీడీ పీవో వి.వెంకట నారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో బోల్తా.. ఓ యువకుడు మృతి

ఆదిలాబాద్, మే 31:ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి పరిధిలో ఉన్న దస్నాపూర్ గ్రామపంచాయతీ పరిధి అనంతపూర్ గ్రామ సమీపంలో ఆటో బోల్తా పడి ఓ యువకుడు మృతిచెందా. వివరాలు ఇలా ఉన్నాయి? ఇచ్చోడ మండలంలోని గుండాల గ్రామపంచాయతీకి చెందిన షేక్ సుహన్ (14) తన మామ వాళ్ళ ఇంట్లో గత నాలుగు సంవత్సరాల నుండి చదువుకుంటూ ఇక్కడే ఉంటున్నాడు.

సెలవుల సందర్భంగా ఇవాళ తన మామతో కలిసి సిరికొండ మండలంలో ఉన్న పోచంపల్లికి ఆటోలో కిరాణం సామాన్లు అమ్మడానికి తీసుకొని వెళ్ళాడు. తిరిగి వచ్చేటప్పుడు అనంతపూర్ మూలమలుపు వద్ద ఆటో బోల్తా పడి యువకుడు మృతి చెందాడు. తల్లిదండ్రులు ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కుట్రపూరితంగా కేసీఆర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం నోటీసులు : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



హైదరాబాద్, మే 31:తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేలా కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించిన రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్‌కు నోటీసులు జారీ చేయడం బాధాకరమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. పదేళ్ల పాలనలో అవినీతికి తావు లేకుండా తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా కేసీఆర్‌కు నోటీసులు జారీ చేసిందని, ఈ కేసు నుంచి కేసీఆర్ కడిగిన ముత్యంలా బయటికి వస్తారన్నారు. మరోవైపు కాంగ్రెస్, బీజేపీలలో బీఆర్ఎస్ విలీనం అవుతుందని దుష్ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మండిపడ్డారు. ఎవరెన్ని లీకులు ఇచ్చినా బీఆర్ఎస్ పార్టీ పటిష్టంగా ఉందని, ప్రజల పక్షాన పోరాడుతుందని తెలిపారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్, కేటీఆర్‌లపై అడ్డగోలుగా మాట్లాడడం సరికాదని, పార్టీ పైన దుష్ప్రచారాలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు.

బీజేపీ, కాంగ్రెస్ పార్టీల బడే బాయ్ చోటే బాయ్‌లను ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రశ్నిస్తామని అన్నారు. తెలంగాణ ప్రజలందరూ కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

# ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి.. ఆర్జీ-3, ఏపీఏ జీఎం నాగేశ్వర్ రావు

హైదరాబాద్, మే 31: సింగరేణి సంస్థ సిఎస్ఆర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని, ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక వీటీసీ లోని స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్లో సింగరేణి సంస్థ సిఎస్ఆర్ ఆధ్వర్యంలో 30 మంది అభ్యర్థులకు రెండు వారాల పాటు నిర్వహించిన ఉచిత కంప్యూటర్, డిటిపి నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమానికి రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని, శిక్షణ పొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్ లను అందశేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కుటుంబ సభ్యుల కోసమే కాకుండా, పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత కోసం కూడా ఎన్నో నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తోందని, ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని, నైపుణ్యాన్ని సంపాదించి, ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకోవాలని, సమీప గ్రామాల అభివృద్ధి కోసం ఉపాధి అవకాశాలు పెంచడానికి సింగరేణి సంస్థ సిఎస్ఆర్ లో బాగంగా ఈ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు, ఈ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ లో సుమారు 38 కోర్సు లలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వీటిని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని, స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా బలోపేతం కావలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎంలు యం.రామ్మోహన్, బి.వి.సత్య నారాయణ, మేనేజర్ సుజీత్, డివై ఎస్ఇ శ్రీనివాస్, శిక్షకులు బెంజిమెన్ పాల్గొన్నారు.

# ఒక మార్పు అభివృద్ధికి మలుపు : కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి



ఖమ్మం, మే 31:ఒక మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో జూన్ 2వ తేదీ నుంచి వంద రోజుల పాటు ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శనివారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని బైపాస్ రోడ్డు నందు గల పిసివి రెడ్డి ఫంక్షన్ హాల్‌లో 100 రోజుల స్పెషల్ డ్రైవ్ పై మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన కమిషనర్ ఉద్యోగులకు, కార్మికులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జూన్ 2వ తేదీ నుంచి 100 రోజుల పాటు మున్సిపాలిటీ పరిధిలో 50 అంశాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఒక మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో ఈ కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు.

మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి డివిజన్‌ను సుందరమైన డివిజన్‌గా తయారు చేయడమే ప్రధాన లక్ష్యమన్నారు. వానాకాలం సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. ఒకవైపు పారిశుధ్య కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూనే మరోవైపు ఆదాయ మార్గాలపై అన్వేషణ కొనసాగుతుందన్నారు. అక్రమ నిర్మాణాల గుర్తింపుతో పాటు ట్రేడ్ లైసెన్స్‌ల జారి వంటి చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. జూన్ 2న తొలి రోజు మున్సిపల్ కార్యాలయం నుంచి వరంగల్ క్రాస్ రోడ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించి వంద రోజుల ప్రోగ్రాంను ప్రారంభించనున్నట్లు వివరించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులు మున్సిపాలిటీ పరిధిలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు, స్వచ్ఛంద సంస్థ సభలను సమన్వయం చేసుకుని జయప్రదం చేయాలన్నారు. వంద రోజులకు ముందు ఏదులాపురం వంద రోజుల తర్వాత ఎదులాపురం తేడా స్పష్టంగా ఉండాలన్నారు. కార్మికులు, ఉద్యోగులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు మున్సిపాలిటీ సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, మెప్మా, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గోల్కొండ, సెవెన్ టూంబ్స్ లో అభివృద్ధికి 75 కోట్ల నిధులను మంజూరు చేసిన హెచ్‌ఎండీఏ

హైదరాబాద్, మే 31:చారిత్రాత్మక గోల్కొండ కోట, కటోరా హౌస్, సెవెన్ టూంబ్స్ ప్రాంతాలలో అభివృద్ధి పనులు చేపడానికి హెచ్‌ఎండీఏ నుంచి 75 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేశారు. ఈ మేరకు శనివారం హెచ్‌ఎండీఏ అధికారులతో కార్వాన్ ఎమ్మెల్యే మహమ్మద్ కౌసర్ మొయినుద్దీన్, నానల్ నగర్ కార్పొరేటర్ ఎండి నసీరుద్దీన్ తదితరులు సమావేశమయ్యారు.

కటోరా హౌస్ సుందరీకరణ ఫౌంటైన్ల నిర్మాణం, గోల్కొండ సెవెన్ టుమ్స్ రోప్ వే, గోల్కొండ లో నైట్ బజార్ నిర్మాణం కోసం ఈ నిధులను వినియోగించనున్నారు. దీనికోసం అభివృద్ధి పనులను ఎలా చేపట్టాలనే విషయంపై చర్చించారు.

# వెల్లువెత్తిన ఉత్సాహం.. డల్లాస్ చేరుకున్న ప్రముఖులు, నేతలు, బీఆర్ఎస్ అభిమానులు




హైదరాబాద్, మే 31:ఆదివారం నాడు డల్లాస్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవం, తెలంగాణా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ నేతలు డల్లాస్ చేరుకున్నారు. శుక్రవారం సాయంత్రం ఫ్రిస్కోలో వీరితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అమెరికా బీఆర్ఎస్ సమన్వయకర్త తన్నీరు మహేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో నేతలు, ప్రవాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

శనివారం నాడు కేటీఆర్ డల్లాస్ చేరుకుంటారని ఎన్నారై బీఆర్ఎస్ సమన్వయకర్త మహేష్ బిగాల వెల్లడించారు. ఆదివారం వేడుకకు డల్లాస్, అమెరికావ్యాప్తంగా ఉన్న ప్రవాసులతో పాటు దుబాయి, కెనడా దేశాల నుండి కూడా ప్రవాసులు ఈ వేడుకల్లో పాల్గొనేందుకు డల్లాస్ చేరుకున్నారు.

శుక్రవారం జరిగిన కార్యక్రమంలో నేతలు ప్రవాసులను ఉత్సాహపరిచారు. వరంగల్ సభను మించి డల్లాస్ సభ విజయవంతం అవుతుందని, భారాస ప్రభుత్వానికి, తెలంగాణ అభివృద్ధికి ప్రవాసుల చేయూత మరిచిపోలేనిదని నేతలు పేర్కొన్నారు. రసమయి బాలకిషన్ కథలతో తెలంగాణా రాజకీయ పరిస్థితులపై ఛలోక్తులు విసిరారు. గోరేటి వెంకన్నతో కలిసి పాటలు ఆలపించి సభికులను అలరించారు.

ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి దయాకర్ రావు, వి శ్రీనివాస్ గౌడ్, కొప్పుల ఈశ్వర్, సుధీర్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, మధు టాటా, గాదరి కిషోర్, బాల్క సుమన్, రసమయి బాలకిషన్,

కొరుకంటి చందర్, గువ్వల బాలరాజ్, క్రాంతి కిరణ్, పైలట్ రోహిత్ రెడ్డి, నోముల భగత్, గ్యాదారి బాలమల్లు, జాన్సన్ నాయక్, ముల విజయరెడ్డి, ముత్తా జయసింహ, నంద్యాల దయాకర్ రఘువీర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు వినియోగం మానవాళికి ప్రమాదం.. జిల్లా అదనపు న్యాయమూర్తి డాక్టర్ టీ శ్రీనివాసరావు



కరీంనగర్, మే 31: పొగాకు వినియోగం మానవాళికి ప్రమాదకరమని ఖని అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టీ.శ్రీనివాసరావు అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని ఉద్దేశించి కోర్ట్ సిబ్బంది కి నిర్వహించిన న్యాయ విజ్ఞాన సమావేశంలో ఆయన మాట్లాడారు.

ప్రపంచ వ్యాప్తం గా సాలీనా లక్షలాది మంది క్యాన్సర్ బారిన పడుతున్నారన్నారు. ప్రతిఒక్కరు పొగాకు దుష్పరిణామాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఇక్కడ. 2వ అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ వెంకటేష్, అదనపు జిల్లా న్యాయ స్థాన పరిపాలన అధికారి శ్రీనివాసరాజు, సూపరింటెండెంట్లు శ్రీధర్, విజయ సారధి, రూత్ తదితరులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోతున్న రైతులు పునరావాసం కోసం దరఖాస్తు చేసుకోవాలి : ఆర్డీవో



హైదరాబాద్, మే 31: నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా పూర్తిగా భూములు కోల్పోయే రైతులు ప్రభుత్వం నుంచి పునరాశ్రయ ప్రయోజనాలు పొందేందుకు దరఖాస్తులు చేసుకోవాలని నారాయణపేట ఆర్డీవో రామచందర్ నాయక్ అన్నారు. నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా భూసేకరణ సర్వే పూర్తి కావడంతో శనివారం ఊట్కూర్, పులిమామిడి, ఎడవెల్లి గ్రామాల్లో ఆర్డీవో అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు.

ఓపెన్ కెనాల్, పైపులైన్, సంప్ హౌస్ నిర్మాణం కోసం భూ సేకరణ సర్వే పూర్తి చేశామని అన్నారు. ఆయా గ్రామాల్లో రైతుల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకున్నామని, రైతుల సూచనల మేరకు మరోమారు భూ సర్వే నిర్వహించి ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు రైతులు వ్యవసాయ భూముల విలువ బాగా పెరిగిందని వెల్లడించారు.

మార్కెట్ విలువ ప్రకారం ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోతున్న ప్రతి రైతుకు ఎకరాకు రూ. 60 లక్షల పరిహారం అందించాలని, అలాగే ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవి, ఆర్ఐలు కృష్ణారెడ్డి, వెంకటేష్, ఏవో గణేష్ రెడ్డి, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

